PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 340 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- బుధవారం 04 డిసెంబర్ 2024

## సిసి రోడ్డు, డ్రైనేజీకి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




## జంక్షన్ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, నగర మేయర్, కమిషనర్






● హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తా ● ఎవరెన్ని కుట్రలు పన్నినా అభివృద్ధి ఆగదు ● నిధులు తెస్తరా? గుజరాత్‌కు వలసపోతారా? ● కిషన్ రెడ్డిని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి ● మూసీ ప్రక్షాళనతో నిర్వాసితులకు అండగా ఉన్నాం ● ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకురాలేదు ● కేంద్రం నుండి రూ. 10 వేల కోట్లు తీసుకురండి ● పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్‌దే

● రైజింగ్ ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి

# హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారుస్తాం

**హైదరాబాద్, 3(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో ఢిల్లీ సహా పలు నగరాలు కాలు ష్య కాసారంగా మారాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నా రు. మరో పదేళ్లు విస్మరించామంటే హైదరాబాద్ కుడా అలాగే అవు తుందని చెప్పారు. వాన పడితే రోడ్లన్నీ వరదమయం అవుతు న్నాయని చెప్పారు. రోడ్ల పక్కన వాట ర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేస్తు న్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షానికి ట్రాఫిక్ నరకం లేకుం డా ప్రణాళికలు చేస్తున్నట్లు వివరిం చారు. చెరువులు, నాలాలు, కుం టల ఆక్రమణదారులకు హైడ్రాతో భయం పట్టుకుందని అన్నారు.మెట్రోకు రూ.35 వేల కోట్లు అవసరం అవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.ఎన్ని ని ధులు తెస్తారో కిషన్‌రెడ్డి చెప్పాలి.రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు కావాలని చెప్పారు. మెట్రో, రీజనల్ రింగ్ రోడ్డుకు ఎన్ని నిధులు తెస్తారో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చె ప్పాలని ప్రశ్నించారు. మూసీ ప్రక్షా ళనకు బీజేపీ దగ్గర ఉన్న ప్రణాళికలు ఏంటో చెప్పాలని నిలదీశారు. మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుం చి ఎన్ని నిధులు తెస్తారో కిషన్‌రెడ్డి చెప్పాలని అడిగారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి, ఎన్ని తెస్తారో చెప్పాలని ప్రశ్నించారు.మూసీలో నిద్రపోతారో మోదీని తీసుకువస్తారో వాళ్ల ఇష్టం అని చెప్పారు. తెలంగాణకు మాత్రం కిషన్‌రెడ్డి నిధులు సాధిం చాలని అన్నారు. తమకు పేరు వస్తుందని కొందరు ఏడుస్తున్నారని మండి పడ్డారు. ఏడ్చే వాళ్ల గురించి తమకు బాధలేదని చెప్పారు. హైదరాబాద్ మునిగిపోతే మోదీ వివరాలు 2లో

# నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

● బ్రిటిష్ భావజాలం నుంచి మనం బయటపడాలి
● భారతీయులను లొంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు
● చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ



**చండీఘడ్,3 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయటపడాల్సి ఉంద న్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్య్రం వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్య్రం వచ్చాక కూడా దురదృష్టవశాత్తు వివరాలు 2లో



## శ్రీకాంత్‌చారి అమరత్వం ఎంతో గొప్పది : కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీకాంతాచారి అమరత్వం గొప్పదని, ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ అరెస్టును చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యారని చెప్పారు. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఎక్స్ వేదికగా జోహార్లు అర్పించారు. 'శ్రీకాంతాచారి అమరత్వం గొప్పది. ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరు. తెలంగాణ ఉద్యమకారులపై నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ, కేసీఆర్ గారి అరెస్ట్ ను చూసి తట్టుకోలేకపోయిన శ్రీకాంతాచారి అగ్నికి అహుతి అయ్యి అమరుడయ్యాడు. శ్రీకాంతాచారి ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయనకు జోహార్లు అర్పిస్తున్నాను. జోహార్ శ్రీకాంతాచారి! జై తెలంగాణ.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## ఎన్‌కౌంటర్ పరిణామాలు, పంచనామాపై సమగ్ర రిపోర్ట్ ఇవ్వండి

● తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం
● ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ




## భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం

● బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం ● రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం ● నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం ● ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి




# 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం ● రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు ● ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు ● ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన ● లబ్ధిదారులను గుర్తించనున్న అధికారులు ● మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన



**హైదరాబాద్,3 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం (డిసెంబర్ 03) వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్?తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్?ఎస్? ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 500 వందల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రేషన్? కార్డు లేని వారికి ప్రభుత్వం ఇటీవల గుడ్? న్యూస్? చెప్పింది. రేషన్ ?కార్డు లేకపోయినా వివరాలు 2లో



## తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు

- ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఈమెయిల్
- అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు

**న్యూఢిల్లీ,డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత కొంతకాలంగా బాంబు బెదిరింపు కాల్స్ ఎక్కువయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు దేశంలోని పలు విమానాశ్రయాలు, విమానాల్లో బాంబు ఉన్నట్టుగా బెదిరింపు కాల్స్ చేసిన ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి. దుండగుల బెదిరింపు కాల్స్‌తో అటు ప్రజలు, ఇటు అధికార యంత్రాంగాన్ని టెన్షన్‌లో పడేస్తుంటారు. తాజాగా ప్రపంచంలోని ఏడు వింతల్లో ఒకటైన తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు మెయిల్ రావటం కలకలం రేపింది. తాజ్ మహల్ ను పేల్చివేస్తామంటూ ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి ఓ ఈమెయిల్ అందింది. వెంటనే అప్రమత్తమైన టూరిజం అధికారులు, పోలీసులు రంగంలోకి దిగారు. ఆగ్రాలోని తాజ్ మహల్‌ను బాంబులతో పేల్చేస్తామని గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ చేసినట్టుగా అధికారులు వెల్లడించారు. వెంటనే పోలీసులకు సమాచారం వివరాలు 2లో

## పాఠశాలకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకుల అరెస్టు



## పాఠశాలకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకుల అరెస్టు



**హనుమకొండ,డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లాలోని మడికొండలో బీఆర్ఎస్ గురుకుల బాట ఉద్రిక్తతకు దారితీసింది. పార్టీ నాయకుడు రాకేశ్ రెడ్డి, కార్పొరేటర్లు రాధిక రెడ్డి, రవి నాయక్ ఆధ్వర్యంలో మడికొండలోని సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలకు వెళ్లిన బీఆర్ఎస్ లీడర్లను పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదంటూ పాఠశాలలోకి వెళ్లకుండా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, పార్టీ కార్యకర్తలకు మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకున్నది. రాకేశ్ రెడ్డి సహా 50 మంది కార్యకర్తలను బలవంతంగా వాహనాల్లో ఎక్కించుకుని మడికొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ.. గురుకులాలు బాగయ్యే వరకు కాంగ్రెస్ సర్కార్‌పై పోరాటం కొనసాగుతుందన్నారు. సమస్యలకుప రిష్కారం చూపకుండా ప్రభుత్వం నిర్బంధాలకు పాల్పడటం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## హరీశ్‌రావుపై పంజాగుట్టలో కేసు నమోదు

**హైదరాబాద్,డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రి హరీశ్ రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ జూబ్లీహిల్స్ ఏసీపీకి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావుపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసిన రాధాకిషన్ రావుపై కూడా కేసు నమోదైంది. 120 (బీ), 386,409,506 , రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్ సెక్షన్ల కింద పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శించారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని మండిపడ్డారు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

## 5న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో గత నెలల జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. కాగా గతంలో రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రేషన్? కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్? కార్యాలయంలో సోమవారం జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్? శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో పేదలు, నిరుపేదల విభాగాలుగా పరిశీలించి ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రెండో విడత నుంచి మాత్రం రేషన్?కార్డే ప్రామాణికంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. త్వరలోనే రేషన్?కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు తదితర పింఛనుకు అర్హులను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు. అర్హులైన వారు ఎంతమంది ఉన్నా పింఛను ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదే సమయంలో అనర్హులైన వారికి ఒక్కరికి పింఛన్ ఇచ్చినా ఇబ్బంది పడాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. ఈ క్రమంలోనే రేషన్? కార్డు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. రెండో విడత నుంచి ఆ అవకాశం ఉండదన్నారు.



# హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క పేసా కూడా ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో రైజింగ్ పేరుతో మంగళవారం "ప్రజాపాలన-ప్రజా విజయోత్స వాలు' నిర్వహించారు. హైదరాబా ద్‌లో పలు అభివృద్ధి పనుల ప్రారం భ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. గ్రేటర్ పరిధిలో పలు సుందరీకరణ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.3,500 కోట్లతో రహదారి అభివృద్ధి పను లకు సీఎం శంకుస్థాపన చేశారు. రూ.16.50 కోట్లతో నిర్మించిన భూ గర్భ సంపుల ప్రారంభించారు. గ్రేటర్ పరిధిలో రూ.1 50 కోట్లతో పలు సుందరీకరణ పనులు చేపట్టారు.సీఎం చేతుల మీదుగా దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీ ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే 6 జంక్షన్ల అభివృద్ధికి సీఎం శంకు స్థాపన చేశారు. 7 ఫ్లైఓవర్లు, అండ ర్ పాసులకు సీఎం చేతుల మీదు గా శంకుస్థాపన చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. **ప్రపంచంతో మన హైదరాబాద్ పోటీ...** గతేడాది డిసెంబర్ 3నే ప్రజా పాలనకు ప్రజలు తీర్పు ఇచ్చా రని అన్నారు. ప్రపంచంతో హైదరా బాద్ పోటీ పడుతుందని తెలిపారు. హైదరాబాద్‌ను విశ్వ నగరంగా తీర్చిదిద్దాలని కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. న్యూయార్క్, టోక్యోతో సమానంగా నగరాన్ని నడిపిస్తామ ని తెలిపారు. హైదరాబాద్‌లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తు న్నామన్నారు. రూ.7వేల కోట్లతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభి వృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.ప్రపంచ వ్యాప్త సాంకేతిక అభివృద్ధిలో హైదరాబాదీల పాత్ర ఉందన్నా రు. ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా కంపెనీలు కాంగ్రెస్ హయాంలోనే వచ్చా యని వివరించారు. నగరంలో తాగునీటి సమస్యను తీర్చింది కాంగ్రె స్ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. ఎన్టీఆర్, కోట్ల విజ యభాస్కర్‌రెడ్డి నిర్ణయాలతోనే నగరాభివృద్ధి చెందిందని అన్నారు. వైఎస్ హయాం లోనే హైదరాబాద్ కు మెట్రో ప్రతిపాదన వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడిం చారు. అదేవిధంగా అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో ఐటీ, రియల్ కంపెనీలు వచ్చాయన్నారు.ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. రూ.38 వేల కోట్లతో నిర్మించే రీజనల్ రింగ్ రోడ్డు తెలంగాణకు మణి హారమని అన్నారు. ఢిల్లీ సహా పలు నగరాలు కాలుష్య కాసారంగా మారాయని చెప్పారు. మరో పదేళ్లు విస్మరిం చామంటే హైదరాబాద్ కుడా అలా గే అవుతుందన్నారు. వాన పడితే రోడ్లన్నీ వరదమయం అవుతు న్నా యన్నారు. రూ.లక్షన్నర కోట్లు ఖర్చుపెడితే హైదరాబాద్ అద్భుత నగరం అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రోడ్ల పక్కన వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాబో యే రోజుల్లో వర్షానికి ట్రాఫిక్ నరకం లేకుండా ప్రణాళికలు చేస్తున్నా మని చెప్పా రు. చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణదారులకు హైడ్రాతో భయ పడుతున్నారన్నారు.అభివృద్ధి చేస్తే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని బీఆర్ఎస్ ఏడుస్తుందని విమ ర్శించారు. మూసీ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నాయో బీజేపీ, బీఆర్ఎస్ చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ, హైదరాబాద్ కు కిషన్‌రెడ్డి ఏమి తెచ్చారని నిలదీశా రు. గుజరాత్‌కు మోదీ నిధు లు తీసుకెళు ంటే కిషన్‌రెడ్డి గుడ్లప్ప గించి చూస్తున్నారని ధ్వజమెత్తా రు. మూసీ పునరుజ్జీవనాన్ని కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజ మెత్తారు.హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం.. చిత్తుశుద్ధి ఉంటే మూసీ అభివృద్ధికి కిషన్‌రెడ్డి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. నిధులు తెస్తారో గుజరాత్‌కు వలస వెళ్తారో కిషన్‌రెడ్డి చెప్పా లని ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి నిలదీశారు. మెట్రోకు రూ.3 5 వేల కోట్లు అవసరం అవుతాయ న్నారు. రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు కావాలని తెలి పారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి ఎన్ని తెస్తారో చెప్పాలన్నారు. మూసీలో నిద్రపోతారో మోదీని తీసుకు వస్తా రో వాళ్ల ఇష్టమన్నారు. తెలంగాణ కు మాత్రం నిధులు సాధించాలన్నారు.హైదరాబాద్ అభివృద్ధిపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రె డ్డి తెలిపారు. డిప్యూటీ సీఎం నేతృ త్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని అన్నారు. మం త్రివర్గ ఉపసంఘంలో సభ్యులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఉన్నారని వివరించారు. రాష్ట్రాభివృద్ధిపై ఉపసంఘానికి బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిపాదనలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మేధావులు కూడా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రతిపాదనలు ఇవ్వాలని కోరారు.ప్రభుత్వం ఏం చేసినా అడ్డుకుంటాం అంటే ఓప్పు కోమని హెచ్చరిం చారు. ఎస్టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు.ప్రపంచ వ్యాప్త సాంకేతిక అభివృద్ధిలో హైదరాబా దీల పాత్ర ఉందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఫార్మా కంపెనీలు కాంగ్రెస్ హయాం లోనే వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

# నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడింది' అని పేర్కొన్నారు. 'చండీగఢ్‌కు వస్తే.. నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ఉంటుంది. ఈ నగరం శక్తిస్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడింది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు. దేశంలోని సరికొత్త న్యాయసంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ పక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీం కోర్టు, హైకోర్టులు, న్యాయవిద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ ఛాంద్ కటారియా పాల్గొన్నారు.

# భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం

- బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం
- రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం
- నిబంధనలు సరళతరం చేయాలన్న లక్ష్యం
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి




**హైదరాబాద్,డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు మంగళవారం ప్రారంభించారు. సచివాలయంలో బిల్డ్ నౌ అనే యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నాం. స్థిరాస్తి రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం నూతన సమగ్ర భవనాలు , లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ అన్నారు. ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూటీనీ వ్యవస్థ ఇది నిదర్శనమని అన్నారు. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూటీనీ ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఈ అత్యాధునిక వ్యవస్థ భవన నిబంధనలు , అనుమతులకు సంబంధించి ప్రజల అవసరాలను వేగంగా తీర్చడంతో పాటు విశ్వసనీయంగా , స్నేహపూర్వకంగా ఉంటుంది. ప్రజలు , నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, అధునాతన వ్యవస్థగా అభివీర్ణించారు. బహుళ అంతస్తుల భవనాలను కూడా 5 నిమిషాల్లో ప్రాసెస్ చేయగల వేగంతమైన స్క్రూటీనీ ఇంటిన్ ఇది. ప్రజలు పలు విభాగాలకు వెళ్లడం , వివిధ పోర్టల్స్ మారే అవసరం లేకుండా అనుమతి పక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ పీస్ ఇదని మంత్రి వివరించారు. ప్రజలు తమ భవనాలను నిర్మాణానికి ముంది వాస్తవికంగా అగ్మెంటెడ్ రియాలిటీ 3డీ విజువలైజేషన్ ద్వారా చూడొచ్చు. భవన నిబంధనలపై తక్షణం, కచ్చితమైన మార్గదర్శకాలను ఈ ఏఐ ఆధారిత పవర్డ్ అసిస్టెంట్ అందిస్తుంది. ప్రతి దరఖాస్తును ధృవీకరించి ట్రాక్ చేసేందుకు నమ్మకాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీ అవాకశం కల్పిస్తుంది. డేటా ఆధారిత పాలనను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి నివేదికను ప్రజల ముందు పెడుతున్నామన్నారు. రికార్డు స్థాయిలో పట్టణాభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పర్ క్యాపిటల ఇన్‌కమ్19.3 చొప్పున పెరుగుతుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ ఇప్పటికి మొదటి స్థానంలో ఉందని, ఉబటూ గత 15 సంవత్సరాలుగా తెలంగాణ వార్షిక అభివృద్ధి రేట్ పెరిగిందన్నారు. చాలా మంది కి ఉపాధి కల్పన.. ప్రతీ ఇంట్లో ఆదాయం పెరిగిందని, తమ మధ్య సిద్దాంత పరంగా రాజకీయ విధానాలు వేరుగా ఉన్నప్పటికీ ప్రగతిశీల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. గృహ సముదాయాల అమ్మకాల్లో కూడా హైదరాబాద్ ముందంజలో ఉందని, హోమ్ లోన్స్ అంశంలో కూడా హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని, 45 వేల ఉద్యోగాలు ఐటీలో ఇచ్చాము. ప్రస్తుతం 9.7 లక్షల మంది ఐటి ఉద్యోగులు హైదరాబాద్ లో పని చేస్తున్నారన్నారు. అంతేకాకుండా..'అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐటి సెంటర్లు హైదరాబాద్ లో ఉన్నాయి. రాబోయే మూడేళ్ళ లో 34 మిలియన్ స్క్వార్ ఫీట్ నుంచి 37 మిలియన్ల స్క్వైర్ ఫీట్ ఆఫీస్ స్పేస్ కావాలని అడుగుతున్నారు. 1.37 వేల రెసిడెన్షియల్ యూనిట్లు కావాలని కోరుతున్నారు. 23 శాతం బిల్డింగ్ పర్మిషన్స్ అధికంగా ఇచ్చాము. హైదరాబాద్ నగరం ప్రపంచంలోని ఐదు నగరాల్లో ఒకటిగా నిలిచింది. హైదరాబాద్ మహా నగరాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉంది. సరళీకృత మార్పులు తేవాలని భావిస్తున్నాము. పౌర సేవలను సరళీకృతం చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు.

# ఎన్‌కౌంటర్ పరిణామాలు, పంచనామాపై సమగ్ర రిపోర్ట్ ఇవ్వండి

- తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం
- ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ



**హైదరాబాద్,డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఏటూరునాగారం ఎన్‌కౌంటర్ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు నక్సల్స్ మరణించిన విషయం తెలిసిందే. అయితే తన భర్త మల్లయ్య మృతదేహానికి పంచనామా సరిగా జరగలేదని, డెడ్‌బాడీపై కాలిన గాయాలు ఉన్నాయంటూ కే.ఐలమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. పిటిషనర్, ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి ఆదేశాలు వచ్చే వరకు మల్లయ్య మృతదేహాన్ని భద్రపరచాలని పోలీసులను ఆదేశించింది. ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన పరిణామాలు, పంచనామాపై సమగ్ర నివేదిక సమర్పించాలన్న న్యాయస్థానం ఆదేశించింది. మిగతా మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించాలని హైకోర్టు స్పష్టం చేసింది. అయితే మావోయిస్టుల మృతదేహాలను భద్రపరిస్తే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ప్రభుత్వ తరపు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేశారు. మృతదేహాలకు నిబంధనల ప్రకారమే పోస్టుమార్టం నిర్వహించామన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్, హైకోర్టు ఆదేశాల అనుసారమే పంచనామా ప్రక్రియ పూర్తి చేశామని, 8 మంది వైద్య నిపుణులతో ఈ ప్రక్రియ పూర్తి చేశామని హైకోర్టుకు గవర్నమెంట్ ప్లీడర్ తెలిపారు. దీంతో పోస్టుమార్గం సమద్ర నివేదికను సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేస్తున్నట్టు పేర్కొంది.కాగా ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలకు సోమవారమే పోస్టుమార్టం జరిగింది. వరంగల్ కాకతీయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ విభాగాధిపతి ప్రొఫెసర్ సీహెచ్.లక్ష్మణ్‌రావు, ప్రొఫెసర్ ఖాజామొయినుద్దీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు సురేందర్, నవీన్, పీజీ వైద్యులు మాధురి, మౌనిక, జితేందర్, నవీన్, జూనియర్ వైద్యులు ప్రియాంక, ఫరేఖ, లావణ్య, తరుణ్, ప్రశాంత్ కలిసి శవపంచనామా నిర్వహించారు. ఏటూరునాగారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.సురేష్ కుమార్ కూడా అక్కడే ఉన్నారు. సోమవారం మధ్యహ్నాం 2 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు పోస్టుమార్టం జరిగింది. కాగా మావోయిస్టులపై విష ప్రయోగం జరిగిందని పౌరహక్కుల సంఘం ఆరోపణ చేస్తోంది.

# తాజ్ మహల్‌కు బాంబు బెదిరింపు

(మొదటి పేజీ తరువాయి)



అందించారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. తాజ్ మహల్ వద్ద బాంబ్ డిస్పోజల్ టీమ్‌లు, డాగ్ స్క్వాడ్స్‌తో రంగంలోకి దిగారు. తాజ్‌మహల్ పరిసర ప్రాంతాల్లో బాంబు స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్, ఇతర బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాయి. కానీ అక్కడ అనుమానస్పద వస్తువులు ఏమీ కూడా కనపించలేదని అధికారులు వెల్లడించారు. తాజ్‌మహల్‌కు వచ్చిన బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై విచారణ చేస్తున్నామని ఏసీపీ తాజ్ సెక్యూరిటీ సయ్యద్ అరీబ్ అహ్మద్ తెలిపారు. నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మెయిల్ వచ్చిన వెంటనే ఆగ్రా పోలీసులకు, ఇతర ఉన్నతాధికారులకు సమాచారం అందించామని ఉత్తరప్రదేశ్ డిప్యూటీ డైరెక్టర్ దీప్తి వాత్స పేర్కొన్నారు.

# కేటీఆర్ సేన హన్మకొండ అర్బన్ అధ్యక్షులుగా గబ్బేట కరుణ్ (సిద్దు)



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేటీఆర్ సేన హన్మకొండ అర్బన్ అధ్యక్షులుగా గబ్బేట కరుణ్ (సిద్దు ) నియమితులయ్యారు. ఈ మేరకు కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మొంగని మనోహర్ ఆదేశాల మేరకు ఆయనకు నియామక పత్రాన్ని కేటీఆర్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరేశ్ మైనాల శుక్రవారం అందజేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని నరేశ్ సూచించారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్షని వెల్లడించారు. ఈ సందర్భంగా కేటీఆర్ సేన హన్మకొండ అర్బన్ ప్రెసిడెంట్ గబ్బేట కరుణ్ (సిద్ధు) మాట్లాడుతూ.. తన తండ్రి తెలంగాణ ఉద్యమకారుడు అని గుర్తించి, తనపై నమ్మకముంచి తనకు ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు నరేశ్, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను శక్తివంచన లేకుండా నిర్వర్తిస్తానని వెల్లడించారు. రాష్ట్రంలో భవిష్యత్తులో రాబోయేది కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

## సమీకృత గురుకుల పాఠశాల మంజూరు చేసిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్‌ను సన్మానించిన సిపిఐ





**కురవి, డిసెంబర్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల కొరవి మండలానికి కేటాయించడం పట్ల సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడతలో డోర్నకల్ నియోజకవర్గానికి కేటాయించిన సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలను అయ్యగారిపల్లి శివారులో మంజూరీ చేయించి స్థల పరిశీలనకు వచ్చిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ శాలువాతో సిపిఐ నాయకత్వం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అన్ని మండలాలకు అందుబాటులో ఉండి, నేషనల్ హైవే, ఉన్నందున విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని ఆలోచనతో ఎమ్మెల్యే ప్రత్యేకమైన దృష్టి పెట్టి ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థను తీసుకురావడం నిజంగా అభినందనీయం అని కొనియాడారు.నామినేటెడ్ పదవులలో, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో మిత్రపక్షమైన సిపిఐ కి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న బుర్ర సమ్మయ్య తురక రమేష్ అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపూర్‌లో ప్రజా పాలన విజయోత్సవాలు

- విజయోత్సవాల కేక్ కట్ చేసి ఎమ్మెల్యే నాగరాజ్



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాలపూర్ కల్లుమండువా జంక్షన్ వద్ద డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మరియు వర్ధన్నపేట చరిత్ర ను తిరుగారస్తు సుమారు 20 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించి మంగళవారంతో సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కేక్ కట్ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్టలో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు..

- ఎడాది పాలనలోనే ఆరు గ్యారెంటీల అమలు
- రైతులకు 2 లక్షల రుణమాఫీ
- నిరుద్యోగ యువతకు 50 వేల ఉద్యోగాల కల్పన
- రిజర్వేషన్ లెక్కలు తేలేందుకు కులగణన సర్వే పూర్తి
- ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ పథకం ప్రారంభం



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య యాదవ్, ప్రజా పాలన పరిశీలకులు ఆలేరు నియోజకవర్గ సమన్వయకర్త తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళు లర్పించారు. అనంతరం ఆలేరు నియోజక వర్గంలోని పలు డెవలప్మెంట్ కార్యక్రమాలకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, అయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ గంగాధర్ ముఖ్య అతిధులుగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. అదే విధంగా తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు, డ్రైనేజీకి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం రోజున 56వ డివిజన్ గోపాలపూర్ లో రూ. 1కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులకు నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు. కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి కానీ నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య మా దృష్టి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, సీనియర్ నాయకులు కందుకూరు పూర్ణచందర్, నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఫోన్ పోతే..సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**హనుమకొండ ప్రతినిధి,డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** సెల్ ఫోన్ యజమానులు తమ ఫోన్ పోగొట్టుకుంటే చింతించవద్దని... తక్షణమే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు ఇవ్వాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల స్వాధీనంకు సంబందించి హనుమకొండ పోలీసుల ఆధ్వర్యంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల ను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతులమీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. దొంగతనం కాని పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ సిసిఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సి.ఇ.ఈ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ. ఆర్ పోర్టల్ (https://www.ceir.gov.in) నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ ఏసీపీ, ఇన్స్పెక్టర్ సతీష్, హెూమ్ గార్డ్ అశోక్ లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ పని చేస్తుంది

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి
- ప్రజాప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికే అధిక ప్రాధాన్యత ఇస్తుంది

**తొర్రూరు ప్రతినిది, డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంగళవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎంఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. ప్రమాదవశాత్తు బాధపడుతూ మెరుగైనా చికిత్స కోసం ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల, పాలకుర్తి, దేవరుప్పుల మండలాలకు చెందిన వివిధ గ్రామాలోని 39 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన సుమారు 20,34,000 రూ,, విలువగల ఛేక్కులను లబ్ధిదారులకు పంపించేసిన పాలకుర్తి శాసనసభ్యురాలు హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డీలు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి అన్నారు.. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పెద్ద మొత్తంలో సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు, నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు, రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాలు పథకాలు చేపట్టబోతున్నమని తెలిపారు.సంక్షేమ పథకాలుఅందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుందని అప్లికేషన్ గడువును ఆరు నెలల నుండి సంవత్సరానికి పెంచినా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలిపారు, నియోజకవర్గంలో ప్రజలు ప్రమాదాల బారిన ఎవరైనా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలందరికీ సీఎంఆర్ఆఫ్ అప్లికేషన్లపై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే వెంట బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యం, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, నల్ల శ్రీరామ్, దారావత్ సురేష్, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.



# జంక్షన్ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, నగర మేయర్, కమిషనర్



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా పాలన విజయోత్సవాలలో వేడుకల్లో భాగంగా హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బాలసముద్రంలో రూ.23.50 లక్షలతో నిర్మించిన ఈఫిల్ టవర్, కాజిపేట జంక్షన్ వద్ద రూ. 28 లక్షలతో జంక్షన్ సుందరికరణ పనులను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారభించిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, బాల్దియ మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** రఘునాథపల్లి మండలం ఖిలషాపూర్ గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాదె దయాకర్, జఫర్ గడ్ మండలం తీగారం గ్రామానికి చెందిన కలకోట చిన్నస్వామి మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకొని, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** జఫర్ గడ్ మండలం తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల మృతిచెందాక.., ఈ విషయం తెలుసుకొని, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి వారి నివాసాలకు వెళ్లి చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## 8న మానుకోట మార్కెట్ చైర్మన్‌గా ఇస్లావత్ సుధాకర్ ప్రమాణ స్వీకారం...!



**కురవి, డిసెంబర్03(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 8వ.తారీఖు ఆదివారం రోజున మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ గా ఇస్లావత్ సుధాకర్ నాయక్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ లో ఉంటుందని కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్ తెలిపారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్.మహబుబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ లు హాజరు అవుతారని కావున కురవి.డోర్నకల్.సీరోలు మండలాల కాంగ్రెస్ మండల నాయకులు.. గ్రామ నాయకులు. అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రమాణ స్వీకార కార్యక్రమం ను విజయవంతం చేయాలని అంబటి వీరభద్రం గౌడ్ కోరారు.

## ఫోటోగ్రాఫర్ సాయి కుటుంబం సభ్యులకు ఆర్థిక సహాయం



**ఖానాపూరం, డిసెంబర్ 03 (పీసీ డబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలంలో కొత్తూరు గ్రామనికి చెందిన కాతం సాయి గత వారంరోజులకు క్రితం రోడ్డుప్రమాదంలో మరణించారు. తోటి ఫోటో గ్రాఫర్‌కు ఖానాపూరం మండల అసోసియేషన్ ఆధ్వర్యం లో సాయి కుటుంబం సభ్యులకు దైర్యం చెప్పి వారి కుటుంబం నికి మావంతు గా క్వింటా బియ్యం అందివ్వడం జరిగింది. మండల అసోసియేషన్ అధ్యక్షులు స్వామి, ఉపఅధ్యక్షులు కిరణ్, ప్రధాన కార్యదర్శి కుమార్, గౌరవ అధ్యక్షులు శ్యామ్, మరియు సభ్యులు రవి ఫరిద్ శ్రీనివాస్,ప్రవీణ్ కుమార్, రాజు, నాగరాజు, వెంకటేష్, శ్రీను, సతీష్,రమేష్, జె.శ్రీను ,కోటి,ఏ, శ్రీను, రాజేష్ మిగత అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన జిట్టవేణి రేవంత్‌ను అభినందించిన పోలీస్ కమిషనర్ అభిషేక్ మహతి



**రామడుగు, డిసెంబర్ 3(పిసీడబ్ల్యూ న్యూస్):** ఒకినవ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 27వ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ 28 నవంబర్ నుండి డిసెంబర్ 1 వరకు శ్రీ ఛత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్, బలేవాడి, పూణే, మహారాష్ట్ర లో జరిగిన కరాటే పోటీల్లో జిట్టవెని రేవంత్ తండ్రి వెంకటేశం రామడుగు నివాసి 6వ తరగతి విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించాడు. ఇతని కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ అభిషేక్ మహంతి ట్రైనడ్ వసుంధర యాదవ్ కరాటే గ్రాండ్ మాస్టర్ శ్రీ హన్ కె. వసంత్ కుమార్ కరాటే కోచ్ క్యాస రాజశేఖర్ ఉచిత కరాటే శిక్షణ నిర్వాహకులు నేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక న్యాయం సామాజిక సేవ చొప్పదండిఅధ్యక్షులు జెట్టిపల్లి అనీల్ కుమార్ అభినందించారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**టేకుమట్ల, డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మాజీ సర్పంచ్ పెరుమాండ్ల లింగయ్య గౌడ్ మనమరాలు.ఆకృతి ( పెద్ద బిడ్డ స్వర్ణలత- కర్ణకర్ దంపతులు కూతురు) మొదటి జన్మదిన వేడుకలు మంగళవారం హనుమకొండలో జరగగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి హాజరై, చిన్నారి చేత కేక్ కట్ చేయించు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపిక అంద చేశారు.వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్,టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి గౌడ్,యువజన నాయకుడు బొల్లపల్లి శ్రీకాంత్,తదితరులు హాజరై చిన్నారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## కురవిలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్
- వికలాంగులు హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు సయాద్ కాజా



**కురవి, డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా కురవి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు సయ్యద్ ఖాజా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ. వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సయ్యద్ ఖాజా ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.వికలాంగులు పోరాడి సాధించుకున్న 2016 నూతన చట్టాలని తక్షణమే అమలు చేసి వారి యొక్క హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల్లో దామాషా పద్ధతిలో వారి వాటా వారికి అందేలా చర్యలు తీసుకోవాలి. సదరన్ క్యాంపులు అన్ని మండల కేంద్రాల్లో పెట్టాలి, వికలాంగుల పరికరాలను అర్హులైన వారందరిని గుర్తించి పంపిణీ చేయాలి.కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని చెప్పి నేటికీ అమలు చేయడం లేదని వారు విమర్శించారు.ప్రపంచ వికలాంగుల దినోత్సవ కార్యక్రమంలో సంఘం నాయకులు కర్నాటి మల్లికార్జున్,ముత్తినేని సీతారామయ్య,కందిపాటి ఉమేష్,తోట శ్రీను,బత్తిని వెంకన్న, పెద్దమాముల సాయి కుమార్,గడ్డం.రామ్మోహన్ రావు,రాములు,షేక్ వల్లి,నర్రా నాగరాజు,వెంకన్న పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్...



**మానకొండూరు డిసెంబర్ 03 (పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గాంధీజీ సిద్ధాంతాలను ఆసాంతం నమ్మడమే కాకుండా వాటిని ఆచరించి అనుసరించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబూ రాజేంద్రసాద్ అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం బాబూ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులర్పిస్తూ పత్రికా ప్రకటన జారీ చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీతో కలిసి నడిచిన ఏకైక వ్యక్తి రాజేంద్రప్రసాద్ అని ఆయన పేర్కొన్నారు. అటు స్వాతంత్ర్య పోరాటానికి, ఇటు ఆధునిక భారత నిర్మాణానికి వారధిగా నిలిచారని ఆయన కీర్తించారు. డాక్టర్ రాజేంద్రప్రసాద్ గాంధేయవాదే కాకుండా గొప్ప మానవతావాది కూడా ఆయన అభివర్ణించారు. అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చిన బాబూ రాజేంద్ర ప్రసాద్ రెండు పర్యాయాలు రాష్ట్రపతిగా ఎన్నికవడం అత్యంత అరుదైన విషయమని ఆయన పేర్కొన్నారు. రాజేంద్ర ప్రసాద్ గొప్ప మేధావి అని, ఆయన మేధస్సు, ఆదర్శవంతమైన జీవితం ఎందరినో ప్రభావితులను చేశాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు.ఆ మహనీయుని నిరాడంబరత,నిబద్ధత మ్యాంక్ ఆదర్శం కావాలని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ అందించిన సహకారం ప్రశంసనీయమైనదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- డిసెంబర్-3 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గ ప్రసాద్ డిమాండ్



**హైదరాబాద్, డిసెంబర్-3(పిసీడబ్ల్యు న్యూస్):** కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల అంబేద్కర్ నగర్, ఎన్టీఆర్ కాలనీలో 2024, డిసెంబర్-3, మంగళవారం రోజు స్థానిక దివ్యంగుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్క్ దుర్గాప్రసాద్ హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గనుక దివ్యాంగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొనార్క్ దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దివ్యాంగులకు 6000 పెన్షన్ ఇస్తామని చెప్పి అమలు చేయడం లేదన్నారు. ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, ఖాళీగా ఉన్న బ్యాక్ లాంగ్ పోస్టులను గుర్తించి భర్తీ చేస్తామని మాట మార్చారని ఆరోపించారు. వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థంగా అమలు చేయడంతో పాటు, మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి వికలాంగుల సంక్షేమ శాఖను వేరు చేసి, ప్రత్యేకంగా కొనసాగించాలని చెప్పి నప్పటికీ ఇంతవరకు చేయడం లేదు అని ఎత్తిచూపారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టి సంవత్సరం గడుస్తున్నా ఇచ్చిన హామీల్లో ఒకటి నెరవేర్చలేక పోవడం దివ్యంగుల పట్ల పక్షపాత వైఖరి ప్రదర్శిస్తున్నట్లేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ నాయకురాలు పెర్క సునీత, డప్పు శీను, ధనరాజ్, మహేష్, రమేష్ , అంకిత, సిద్ధమ్మ, వెంకటేష్, జకరయ్య, సమ్మయ్య, వితంతు మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కళాభారతిని ప్రారంభించిన నగర మేయర్ సునీల్ రావు



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ కళాభారతిని మంగళవారం నగర మేయర్ సునీల్ రావు, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో కళాభారతి నగరంలో అన్ని వేదికలకు దిక్సూచిలా ఉండేదని అన్నారు. కళాకారులకు వేదికగా దీన్ని ఆధునికరించి ప్రారంభించినట్లు మేయర్ తెలిపారు. కొత్తగా సీట్లు, భవన నిర్మాణం, సౌండ్ సిస్టం, పంటి సౌకర్యాలతో ఆధునికీకరించడం జరిగిందని తెలిపారు.

## నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయండి

- నిరుద్యోగులకు బాసటగా కాంగ్రెస్ ప్రభుత్వం
- రైతులకు అండగా ఉంటామని రుణమాఫీ,సన్నవడ్లకు బోనస్‌తో స్పష్టం
- ఏడాదిలో ప్రజలకు వారధిగా కాంగ్రెస్ ప్రభుత్వం
- భారీగా తరలిరావాలని కార్యకర్తలకు,యువకులకు ప్రణవ్ పిలుపు



**హుజురాబాద్, డిసెంబర్ 03 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 4వ తేదిన పెద్దపల్లి జిల్లాలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు యువకులు,రైతులు, కార్మికులు,ప్రజలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవతో పాటు నిరుద్యోగుల విజయోత్సవ సభ ఏర్పాటు చేశారని తెలిపారు.నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం బాసటగా నిలిచిందని,ప్రభుత్వం వచ్చిన ఎనమిది నెలల్లోనే సుమారు యాభై వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చామని పదేళ్లు అధికారంలో ఉండి నిరుద్యోగుల సమస్యలు బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు.గడిచిన ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని,దేశంలో ఏ రాష్ట్రం చేయనట్టుగా రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని,రైతుల మీద ప్రేమతో 54 వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చు చేశామని వరి వేస్తే ఉరి అనే దాని నుండి సన్నపంట వేస్తే 500 రూపాయల బోనస్ ఇచ్చే స్థితికి వచ్చామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు.అన్ని రకాల వర్గాలను సంతృప్తి పరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మరింత ముందుకు వెళుతుందని ధీమా వ్యక్తంచేశారు.

## మాలల సింహగర్జన సభను విజయవంతం చేసిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాలలకు కృతజ్ఞతలు

- జాతీయ మాల మహానాడు రాష్ట్రప్రధాన కార్యదర్శి,మేడి అంజయ్య



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 03డిసెంబర్(పీసీడబ్ల్యు న్యూస్):** మాలల సింహ గర్జన సభను విజయవంతం చేసిన ప్రతి మాల సోదర సోదరీమణులకుముఖ్యంగా మాల యువతకు ప్రతి ఇంటినుండి స్వచ్ఛందంగా కదిలి వచ్చిన మాలలకు పేరుపేరునా కృతజ్ఞతలువారు మాట్లాడుతూ లక్షలాది మంది మాలలు హాజరై మాలల ఐక్యతకు మద్దతు తెలిపారాని,మాలలు తక్కువ ఉన్నారని ప్రచారం చేసే వాళ్లకి మరియు భావించే రాజకీయ పార్టీలకు ఈ సభ చెంపపెట్టు లాంటిది.. ఇకపై మాలలు మాన హక్కుల కోసం ఇలాగే కలిసి పోరడాలని సమాజంలో సమానత్వం మరియు సౌభ్రాతృత్వం స్థాపనకు ఇది గొప్ప ప్రారంభం మాత్రమే దళితుల హక్కుల కోసం, రిజర్వేషన్ ల పరిరక్షణ కోసం, స్వాభిమానం కోసం మాలల సింహగర్జన సభ జరిగిందని ఎస్సీ వర్గీకరణ తీర్పు రాజ్యాంగములోని ఆర్టికల్ 341 కు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమాని ఎస్సీ వర్గీకరణ ఆశాస్త్రీయంగా ఎస్సీ రిజర్వేషన్ ఎత్తివేతలో భాగమే ఈ వర్గీకరణ తీర్పుఅని,ఎస్సీ వర్గీకరణ పేరుతో మాల మాదిగల ఐక్యతను దెబ్బతీసే కుట్ర జరుగుతుందని తెలిపారుకార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు కాడే శంకర్,జిల్లా ప్రధానకార్యదర్శి,ఎలుక ఆంజనేయులు,సీనియర్ దళిత నాయకులు వెన్న రాజమల్లయ్య, మేడి రాజావీరు,దామెర సత్యం, ఇరుకుల యాదగిరి,తిమ్మాపూర్ మండలం అధ్యక్షులు ఎలుక రాజు, మానకొండూరు మండల అధ్యక్షులు బొల్లం వెంకటస్వామి, చొప్పదండి మండల అధ్యక్షులు కూనమల చంద్రయ్య, మాల నాయకులు దార ప్రవీణ్,దండు రవీందర్, కారం ఆజనేయులు, ఇనుగంటి కరుణాకర్, గూడ కిష్టయ్య, కాయత రాజు, తాళ్ల దిలీప్, కర్నాల జనార్ధన్, దున్క ప్రవీణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

- డిసెంబర్ 07న రాష్ట్ర స్థాయి ఆటోలు బంద్
- తెలంగాణ రాష్ట్ర ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ డిమాండ్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,03డిసెంబరు (పీసీడబ్ల్యు న్యూస్):** ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ప్రెస్ మీట్ ను స్థానిక ప్రెస్ భవన్లో ఏర్పాటు చేశారు ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 7న రాష్ట్రవ్యాప్త ఆటో బంద్ కు పిలుపునిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ఆటో యూనియన్లు జేఏసీలను కలుపుకొని డిసెంబర్ 7న ఆటోల బందును నిర్వహించడం జరుగుతుందని ఆటో డ్రైవర్లకు పిలుపునిచ్చారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి ఆటో డ్రైవర్లను ఆదుకునే దిశగా వారు కుటుంబాలకు భద్రత కల్పించే విధంగా చర్యలు తీసుకొని మరియు 1000 కోట్లతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్క ఆటోడ్రైవర్ కు నెలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని ఆత్మహత్య చేసుకున్న 65 మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి ఇదే సందర్భంలో ఆటో డ్రైవర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆటోరాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు డిసెంబర్ 7న కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఆటోల బందును నిర్వహించి 12 గంటలకు కలెక్టరేట్ గేటు ముందు మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ఇట్టి ధర్నా కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల అందరూ స్వచ్ఛందంగా బందులో పాల్గొని బందును విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర జేఏసీ ఆటో యూనియన్ అధ్యక్షులు. మంద రవికుమార్ రాష్ట్ర ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మరియు కరీంనగర్ నగర అధ్యక్షులు మద్దెల రాజేందర్ మరియు TATU రాష్ట్ర ఉపాధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి మరియు కరీంనగర్ ఆటో కార్మిక సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బండారి సంపత్ పటేల్ మరియు ఉపాధ్యక్షులు మద్దుల రామ్ గోపాల్ రెడ్డి పోతు చంద్రశేఖర్ , సొల్లేటి ఆంజనేయులు. కోశాధికారి కోడముంజ తిరుపతి సహాయ కార్యదర్శిలు మఠం సాగర్ కొత్తూరు సత్యనారాయణ మారం సంపత్ అంతగిరి సంపత్ కుకట్ల సంపత్ దాసరి ప్రభాకర్ వడ్లకొండ శ్రీనివాస్ ఎండి హుస్సేన్ మరియు మంచిర్యాల జిల్లా జేఏసీ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్, రామగిరి లక్ష్మీనారాయణ వాళ్క రమేష్ పాల్గొన్నారు.

# ఏజెన్సీలో బీసీలు ఉండవద్దని పంచాయతీ కార్యదర్శి హుకుం

- నారాయణపురం గ్రామ కార్యదర్శి పై గ్రామస్థుల ఆరోపణలు
- గ్రామస్థుల వద్ద డబ్బుల వసూళ్లు
- కులాల మధ్య చిచ్చు పెడుతున్న వైనం








**బయ్యారం,డిసెంబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్ (ప్రతినిధి):** బయ్యారం మండలంలోని నారాయణపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి పై గ్రామస్థులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.పంచాయతీ కార్యదర్శి విధులకు సక్రమంగా రావడం లేదని తెలిపారు. గ్రామంలో కొంత మంది వద్ద బదులుగా,వడ్డీకి,ఇతర బెదిరింపులకు గురిచేస్తూ డబ్బులు వసూళ్లు చేస్తున్నట్లు తెలిపారు.ఇచ్చిన డబ్బులు తిరిగి అడిగితే చనిపోతానని బెదిరిస్తూ ఉన్నాడని అన్నారు..ఏజెన్సీ లో బిసి కులాలు ఉండే హక్కు లేదంటూ,అన్న దమ్ముల వలె కలిసి ఉండేటటువంటి గ్రామంలో వేరు వేరు కులాల మధ్య చిచ్చులు పెడుతూ ఉన్నాడని ఆరోపిస్తున్నారు. గ్రామంలో కార్యదర్శి డ్యూటీ చేయకుండా కుల రాజకీయాలు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. గతంలో కార్యదర్శి పై కలెక్టర్ కు ,జిల్లా పంచాయతీ అధికారికి ,ఎంపిడిఓ లకు పిర్యాదు చేసినా పట్టించుకునే నాధుడు లేదని ఆవేధన వ్యక్తం చేశారు. నారాయణ పురం పంచాయతీ లో ఎస్టీలు ,బిసీలు ,ఇతరులు అన్నదమ్ముల వలే కలిసి ఉంటున్నామని,ఏజెన్సీ లో బిసీలను వెళ్లగొట్టాలని ఎవరు చెప్పారో వెల్లడించాలని లేనిచో బిసీలందరు ఐక్యంగా ఉద్యమాలకు పిలుపు నిస్తామని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శి ఇలా వ్యవహరించడం సరైంది కాదని తెలిపారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కార్యదర్శి ని ఉద్యోగం నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు.దీనిపై ఎంపిడిఓ విజయలక్ష్మి వివరణ కోరగా ఆ గ్రామానికి వెళ్లి గ్రామస్తులను విచారించి, గ్రామస్థుల ఆరోపణలు నిజం అని తెలిస్తే చర్యలు తీసుకోవడం కోసం జిల్లా అధికారులకు తెలియ చేస్తామని తెలిపారు.దీనిపై నారాయణ పురం కార్యదర్శి రమేష్ ను ఫోన్లో వివరన కోసం ప్రయత్నం చేయగా వారు ఫోన్ లో అందుబాటులో లేరని ఫోన్ ఆఫ్ లో ఉంది.దీనిపై జిల్లా పంచాయతీ అధికారి డిపిఓ హరిప్రసాద్ ను ఫోన్ లో వివరణ కోరగా నారాయణ పురం పంచాయతీ కార్యదర్శి పై గ్రామస్థుల ఆరోపణలు మా దృష్టికి రాలేదు.ఏమైనా విధులకు సంభందించిన విషయాలలో సంభందిత ఎంపిడిఓ చర్యలు తీసుకోవల్సి ఉంటుందని బదులిచ్చారు.

# రామడుగులో ప్రపంచ దివ్యంగుల దినోత్సవం



**రామడుగు, డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలకేంద్రంలో పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం భవిత కేంద్రంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులైన విద్యార్థులు మామూలు విద్యార్థులకు తక్కువ కాకుండా ఉండాలని వారికి అలిన్ కో అసెస్మెంట్ క్యాంపులు నిర్వహించి వారి లోపల ఉండేటటువంటి డిసబిలిటీని గుర్తించడం జరుగుతుంది తద్వారా వారికి కావాల్సిన వీల్ చైర్స్, హియర్ రింగ్ ఎయిడ్స్ లో లీటర్ మొదలగునవి సమకూర్చడం జరుగుతుంది. అదేవిధంగా ఫిజియోథెరపీ కూడా అవసరమైన విద్యార్థులకు చేయడం జరుగుతుంది. ఎస్కార్ట్ అలవెన్స్ పాఠశాలల్లో ఇప్పించడం జరుగుతుంది గ్రహణ మొర్రి, గ్రహణశూల శస్త్ర సిద్ధించాలని కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ మరియు భవిత కేంద్రం ఇంచార్జ్ శ్రీమతి తిరుమల దేవి, ఉపాధ్యాయులు సురేఖ హరిత, సుధాకర్, క్రాంతి, శ్రీ కన్య పాల్గొన్నారు.

# విద్యార్థులకు కనీసం తలంటుకోనికి నూనె ఇవ్వలేని స్థితిలో ఉన్నా ఈ ప్రభుత్వం ఏం సాధించారని విజయోత్సవాలుచేసుకుంటున్నారు

- తొలి జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్





**జగిత్యాల, డిసెంబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లాలోబిఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం లో భాగంగా సారంగాపూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్న జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూచాలామంది విద్యార్థినిలు రక్తహీనత తో బాధపడుతున్నారని వారికి సరి అయిన మందులు పౌష్టిక ఆహారం అందడం లేదని అక్కడున్న విద్యార్థులు తెలియజేశారు. 200మందికిసరిపడేవసతిగృహాలు ఉంటే 300 కు పైగా విద్యార్థులు ఉన్నారని వసతి గృహాలు బాత్రూం లేక ఇబ్బంది పడుతున్నారని విద్యార్థులు వారి సమస్యలు చెప్పుకు న్నారు. కెసిఆర్ పరిపాలనలో గురుకుల పాఠశాలల్లో పిల్లలకు అన్ని వసతులు కల్పించడంతో పాటు గురుకులాల్లో చదువుకునే ఒక్కో విద్యార్థిపైన లక్షా 20 వేలు ఖర్చు చేసిఉన్నతవిద్యనుఅందించామని అన్నారు.ఈ ప్రభుత్వంలో కనీసం నాణ్యమైన భోజనం పెట్టలేని స్థితిలో ఉన్నది అని,స్నానం చేయడానికి సబ్బులు షాంపులు ఇవ్వడం లేదని ఇంటి దగ్గర నుంచే తెచ్చుకుంటున్నామని విద్యార్థులు అన్నారు, ఇలాంటి పరిస్థితులు ఉన్న కూడా కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ సభలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్లు తెరిచి సరైన వసతులు కల్పించాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు తేలు రాజు, మాజీ PACS చైర్మన్ సత్యంరావు,ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, మండల యువజనా అధ్యక్షులు సిలివేరి మదన్, నాయకులు రవీందర్ రెడ్డి, బైరిమల్లేశం ,నవీన్, శ్రీను, అనుపురపు శీను, ఫక్రుద్దీన్. పాల్గొన్నారు.

# లా డే సందర్భంగా సీనియర్ న్యాయవాదులకు ఘన సన్మానం...





**కరీంనగర్, డిసెంబర్ 03 (పీసీడబ్ల్యూ న్యూస్):** న్యాయవాదుల దినోత్సవాన్ని పురస్కరించుకుని టిపిసిసి జాయింట్ కన్వీనర్ భూక్యా రజనీష్ ,కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ కల్లేపెల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో మంగళవారం పలువురు సీనియర్ న్యాయవాదులను ఘనంగా సన్మానించారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల మీటింగ్ హాల్ లో న్యాయ వాద వృతి లో 35 సం. లు పైబడిన సీనియర్ న్యాయవాదులు గులాబీల మల్లారెడ్డి పటేల్, మరొజు రామకృష్ణ చారి, మెట్ట అనిల్ కుమార్, డి మల్లయ్య, కుసుంబా కృష్ణ రావు, కొరివి వేణు గోపాల్ లను శాలువా, బొకే లతో ఘనంగా సన్మానించారు. ఇటీవల కాంగ్రెస్ లీగల్ సెల్ మీడియా కన్వీనర్ గా నియమితులైన కొత్త ప్రకాశ్ ను శాలువా, బొకే తో సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతు న్యాయవాది వృతి లో ఎంతో పవిత్ర మైనదని జూనియర్ న్యాయవాదులు కేసుల విషయం లో డౌట్ లు ఉంటే సీనియర్ ల సలహాలు సూచనలు తీసుకోవాలని, డబ్బులే ముఖ్యం కాదని అన్నారు. ఎంత సీనియర్ ఐన నిత్య విద్యార్థి నని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ లీగల్ సెల్ బాద్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ బాధ్యులు వి కృష్ణ, కె శంకర్, శ్రీకాంత్, శ్రీరాముల కిషన్, సృజన్, రాజు, బాలకిషన్, రాచకొండ ప్రభాకర్, పర్లపెల్లి వేణుగోపాల్, లక్ష్మన్ రావు, చక్రధర్, ప్రభాకర్, ఆంజనేయులు తదతరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి వేడుకలు



**వెల్గటూర్,డిసెంబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** వెల్గటూర్ మండల కేంద్రంలో మండల విశ్వ బ్రాహ్మణ సంగం ఆధ్వర్యంలో మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అగ్నికి అహుతై.... ప్రతి గుండెను రగిలించిన ఉద్యమ కాగాడా కాసోజు శ్రీకాంతచారిని యావత్ తెలంగాణ సమాజం మరిచిపోనటు వంటి రోజుఈ రోజు. తెలంగాణ ఉద్యమంలో అమరులయినటువంటి ఉద్యమ వీరుల వర్ధంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సంగంనాయకులు కోరారు.ఈ కార్యక్రములో మండల విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులుసంకోజుతిరుమలచారీ, ప్రధాన కార్యదర్శి రామగిరి నందయ్య,నాయకులు కాశ శ్రీధర్, హన్మాండ్లు, తిప్పర్తి భూమయ్య చారీ, బ్రహ్మాండ్లపెల్లి కిషన్, సంకోజు ఈశ్వర్, నరసింహాచరి, చారీ, భూమయ్య, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర మధురానగర్‌లోని క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



**గంగాధర, నవంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేగా విజయం సాధించాను.ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతో ముందుకు సాగుతు న్నాము.చొప్పదండి నియోజకవర్గం లోని ఆరు మండలాలకు సాగునీరు అందించడానికి ఏర్పాటు చేయనున్న ఓటీలకు గతంలో ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలు రెండుసార్లు ప్రారంభించి పనులను అసంపూర్తిగా వదిలేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సాగునీటి రంగంపై ప్రత్యేక దృష్టి సారించాము. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ల గా ఓటీల నిర్మాణం ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయి.వర్ధకాలపై ఓటీల నిర్మాణం పూర్తయితే చొప్పదండి నియోజకవర్గం లోని 27 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. చొప్పదండి నియోజకవర్గం లో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను త్వరలోనే ప్రారంభిస్తాము. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలతో వెళ్లే వారికి అవసరమైన ట్రైనింగ్ ఇవ్వడానికి చొప్పదండి నియోజకవర్గం లో అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వివరించగా ఒప్పుకున్నారు.చొప్పదండి నియోజకవర్గం లో త్వరలోనే డిగ్రీ కళాశాలను ప్రారంభిస్తాము. గత పాలకులు రామడుగు బ్రిడ్జిని అసంపూర్తిగా వదిలేయడంతో వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. భూములు కోల్పోయిన రైతులను ఒప్పించి బ్రిడ్జి పనులను పూర్తి చేసి రాకపోకలను పునరుద్ధరించాము. నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయడానికి ఏర్పాట్లు చేశాము.చొప్పదండి నియోజకవర్గం లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయింది. రోడ్లను పునరుద్ధరించడానికి నిధులను మంజూరు చేయించాము.చొప్పదండి మండల కేంద్రం నుండి రామడుగు మండల కేంద్రం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేశాము.పూడూర్ నుండి కొడిమ్యాల, రోడ్డు పనులను పునరుద్ధరించాం.రాజకీయ పార్టీలకతీతంగా కేంద్ర హొం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎంపీ నిధులతో మల్యాల నుండి కాచారం వరకురోడ్డు పనులకు శంకుస్థాపన చేశాము. గర్శకుర్తి నుండి కాసారం వరకు రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి.ఆర్నకొండ నుండి మల్యాల వరకు, చిట్యాల పల్లి, కోట్ల నరసింహులపల్లి, ముప్పిడి నరసయ్య పల్లి, కిష్టాపూర్, కోనాపూర్, మల్యాల నుండి గుడిపేట వరకు పనులు పూర్తి చేస్తాము. తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వం నడుస్తోంది. చొప్పదండి నియోజకవర్గం లోని రైతాంగానికి 250 కోట్ల రుణమాఫీ జరిగింది. సాంకేతిక కారణాలు ఉంటే తప్ప ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించింది. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోంది.మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. గత టిఆర్ఎస్ బిజెపి పాలనలో వెయ్యి రూపాయలకు పెంచిన సిలిండర్ ధరను తగ్గించి 500 కే ఇస్తోంది. అర్హులైన ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందజేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తోంది.చొప్పదండి నియోజకవర్గం ప్రజల సహకారంతో చొప్పదండి నియోజకవర్గం.చొప్పదండి శాసన సభ్యునిగా విజయం సాధించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో చొప్పదండి మున్సిపల్ చైర్మన్ గుర్రం నిరజ, చొప్పదండి,రామడుగు, బోయినపల్లి, మార్కెట్ కమిటీ చైర్మన్లు కొత్తూరి మహేష్,బొమ్మరవేణి తిరుమల, బోయిని ఎల్లేష్ యాదవ్, చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ కొట్టే అశోక్ ,ఐదు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ,పురుమల్ల మనోహర్, చిలువేరి నారాయణ, దొంగ ఆనంద రెడ్డి, వన్నెల రమణారెడ్డి, పుల్కం నరసయ్య, బండపల్లి యాదగిరి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, సత్తు కనకయ్య, రామిడి రాజిరెడ్డి, రోమాల రమేష్, దోర్నాల శ్రీనివాసరెడ్డి, రుద్ర మల్లేశం, తోట మల్లారెడ్డి, దుబ్బాసి బుచ్చయ్య, తోట కరుణాకర్, వేముల భాస్కర్, తోట సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవాల్లో భాగంగా అర్బన్ డే: కరీంనగర్ కమిషనర్...




**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలిక ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాపాలన– ప్రజా విజయోత్సవాల్లో భాగంగా అర్బన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుంచి భగత్ నగర్ చౌరస్తా మీదుగా సర్కస్ గ్రౌండ్ వరకు సాగిన 2కే రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా అర్బన్ డే కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



**టేకుమట్ల, డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల వనరుల కేంద్రంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మండల స్థాయి లో దివ్యంగ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల తో మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల మండల విద్యాధికారి సుధాకర్ గారు పాల్గొని ప్రసంగించారు, సమాజం మరియు దేశ అభివృద్ధిలో దివ్యాంగులు కూడా తమ హక్కులు కాపాడుకుంటూ అభివృద్ధిలో దోహదం చేయాలని కోరారు దివ్యాంగులు ఎప్పుడు న్యూనత భావానికి లోను కాకుండా ధైర్యంగా గొప్పవాళ్ళను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి అన్ని రంగాల్లో ముందుండాలని వారికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సహకరించాలని కోరారు ఈ సందర్భంగా నిర్వాహకులు నరేష్, మరియు రాజు గార్లు దివ్యంగ విద్యార్థులకి ఆటల పోటీలు నిర్వహించారు, ఈ ఆటల పోటీల లో గెలుపొందిన దివ్యాంగ విద్యార్థులకు బహుమతులు, అరటిపండ్లు, పంపిణీ చేశారు. మండల విద్యాధికారి , సి సుధాకర్, నిర్వాహకులు నరేష్ , రాజు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, నెరుపటి ఆనంద్, కవిత, పంకజ, అనిత, ప్రకాష్, వింధ్యారాణి, తిరుపతి, కృష్ణారావు, రంగారెడ్డిలు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం గురించి ఎదురుచూపు



**రామడుగు, డిసెంబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** రామడుగులోని గుండి గ్రామానికి చెందిన రిజ్వాన్ గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో రెండు కిడ్నీలు పూర్తిగా చెడిపోయాయి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రతి రెండు రోజులకు ఒకసారి డయాలసిస్ చేయాలని డాక్టర్లుఅంటున్నారు. ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నారు. కావున దయచేసి ప్రతి ఒక్కరూ తమకి తోచినంత సహాయం చేయగలరని కోరుతున్నాడు. సహాయం చేయవలసిన వారు9885425248 నెంబర్ కి ఫోన్ పే చేయగలరని కోరుతున్నాడు.

# భారతదేశపు మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జయంతి

## - నివాళులర్పించిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ACS రాజు

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 3 (పీసీడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల పట్టణంలోని భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో రాజేంద్రప్రసాద్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు నాయకులు మాట్లాడుతూ దేశ చరిత్రలో శాశ్వతమైన ముద్ర వేసే జాతీయ నాయకుడు చాలా అరుదుగా వస్తారు. అతను దాని ప్రజల విధిని రూపొందించడానికి దేశం యొక్క వర్తమానాన్ని రూపొందిస్తాడు. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అలాంటి వారిలో ఒకరు.భారత రాష్ట్రపతిగా ఎన్నికై, స్వాతంత్ర్యం వచ్చిన వేళ, రెండుసార్లు అత్యున్నత పదవిని అలంకరించిన ఏకైక వ్యక్తి. సాహసోపేతమైన స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరు అని అన్నారు.ఈరోజు ఆయన జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటాము.ఈ కార్యక్రమంలో రాష్ట్రఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ACS రాజు, పుప్పాల సత్యనారాయన, జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినపెళ్ళి కాశీ నాదం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, నారెందుల శ్రీనివాస్, వేముల దేవారజం, రామచంద్రం, చిట్ల గంగాధర్, ప్రసాద్ రావు, బొందుకురి శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, సిరిపురం గంగారాం , కొత్తకొండ బలన్నా తదితరులుపాల్గొన్నారు.



# అన్నను కడతేర్చిన తమ్ముడు



**వెల్గటూర్,డిసెంబర్3(పీసీడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లావెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలో సోమవారం రాత్రి దారుణ హత్య జరిగింది. గత కొద్ది రోజులుగా కుటుంబ కలహాలు ఆస్తి తగాదాల నేపథ్యంలో అన్నదమ్ముల మధ్య చోటుచేసుకుంటున్న గొడవలకు పరాకాష్టగా విచక్షణ మరిచి ఆస్తి కోసం రక్తం పంచుకుని పుట్టిన అన్న బొమ్మల సుమన్ (36)ను తమ్ముడు డిల్లేష్ సోమవారం రాత్రి దారుణంగా హత్య చేశాడు. కుమ్మరి పల్లి గ్రామానికి చెందిన ఢిల్లీ సుమన్ ఇద్దరు రక్తం పంచుకు పుట్టిన అన్నదమ్ములు. ఇద్దరికీ కుటుంబ కలహాలు ఆస్తి తగాదాల నేపథ్యంలో తరుచుగా గొడవలు జరుగుతున్నాయి. కొన్ని రోజుల క్రితం ఇదే విషయంలో తమ్ముడు డిల్లేష్ పై అన్న దాడి చేయగాతృటిలోతప్పించుకున్నట్లు సమాచారం. ఆ గొడవ సద్దుమణిగింది. అయితే అన్న సుమన్ ను భార్య వదిలేసి వెళ్ళగా తల్లిదండ్రులతోనే కలిసి ఉంటున్నాడు. రాత్రి ఇంటిలో కూర మంచిగా లేదని కోడి గుడ్లు తెచ్చు కోవడానికి అతడు దుకాణం వద్దకు వెళ్ళాడు. దుకాణం అప్పటికే మూసివేసి ఉంది. తన పై దాడి చేసి చంపడానికి ప్రయత్నించాడని అన్న పై అప్పటికే మనసులో పగ ప్రతీకారం పెంచుకున్న తమ్ముడు అతన్నిరహస్యంగావెంబడించాడు దుకాణం ముందరే ఎటాక్ చేసి పదునైన ఆయుధంతో దారుణంగా పొడిచి చంపారు. కోడిగుడ్ల కోసం వెళ్ళిన కొడుకు ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో అతని తల్లి వెతుక్కుంటూ దుకాణం వరకు వెళ్లేసరికి అతడు రోడ్డు పై శవంగా రక్తపు మడుగులో దుకాణం ముందు పడి ఉన్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా సీఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్.ఐ ఉమాసాగర్ ఘటనాస్థలానికి చేరుకొని మృత్యుడి భార్య బొమ్మల లావణ్య w/o సుమన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సంఘటన స్థలాన్ని ధర్మపురి సీఐ రాం నరసింహ రెడ్డి ఎస్సై ఉమాసాగర్ పరిశీలించి పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసిన అంబేద్కర్ నగర్ అభివృద్ధి కమిటీ..



**చిట్యాల, డిసెంబర్ 3(పిసిడబ్ల్యు న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని వెంకట్రావు పల్లి (సి) గ్రామానికి చెందిన నద్దునూరి భద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అంబేద్కర్ నగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను కమిటీ నాయకులు ,మరియు కాలనీ వాసులు పరామర్శించారు. మృతుడి చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంతాపం తెలియజేసి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు 50కేజీల బియ్యం 2200 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ కాలనీలో ఎవరు చనిపోయిన వారి కుటుంబాలకు ఇలాగే ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య, అంబేద్కర్ నగర్ అభివృద్ధి కమిటీ ముఖ్య సలహా దారులు దూడపాక సాంబయ్య, అంబేద్కర్ అభివృద్ధి కమిటీ సభ్యులు కనకం తిరుపతి పుల్యాల సురేష్,లద్దునూరి ప్రభు, పుల్ల సదయ్య,కుమార్, దేవేందర్ శ్రీకాంత్ ,కాలనీ పెద్దలు కనకం రాజయ్య, పుల్ల మల్లయ్య, పుల్ల రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలీరేట్లను పెంచాలి



**నర్సంపేట, డిసెంబర్ 03 (పీసీడబ్ల్యూ న్యూస్):** మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అనుబంధం మండల కార్యవర్గం ఆధ్వర్యంలో ఖానాపురం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలీ రేట్లు పెంచాలని, అలాగే రైస్ మిల్లులలో ధాన్యం దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని, తదితర డిమాండ్స్ తో ధర్నా నిర్వహించి మండల డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగినది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐఎఫ్టియు (న్యూ)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోదం మల్లేశం హాజరై ఈ క్రింది విధంగా మాట్లాడటం జరిగినది.ప్రధానంగా గతంలో యాజమాన్యాలతో హమాలీ కార్మికులు చేసుకున్న రేట్ల ఒప్పందం డిసెంబర్ 21 తో ముగుస్తున్నందున మళ్లీ నూతన రేట్ల ఒప్పందం చేసుకోవలసిన అవసరం ఉన్నది. ప్రస్తుత పరిస్థితులలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటి ఉన్నాయి. మరోవైపున ప్రభుత్వ విద్య, వైద్యం కనీస సౌకర్యాలు లేక పేదలకు అందని ద్రాక్ష లాగా మిగిలిపోయింది. దానితో ప్రైవేట్ విద్య, వైద్యుల దోపిడి విచ్చలవిడిగా పెరిగిపోయినది. దీని మూలంగా కార్మికులు నిరంతరం శ్రమించిన కానీ పిల్లలకు మంచి చదువులు చదివించుకోలేక, మంచి వైద్యం అందించుకోలేక, కనీసం రెండు పూటలా తిండి పెట్టలేని పరిస్థితులు కార్మికులకు ఎదురవుతున్నాయి. దీనికి తోడు పాలకులు తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల మూలముగా కార్మిక వర్గం నిరంతరం శ్రమ దోపిడికి గురి అవుతున్నది. ప్రధానంగా కేంద్రంలోని బిజెపి సర్కార్ రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత, కరోనా సమయంలో అనేక సంవత్సరములుగా పోరాడి సాధించుకున్న, అనేకమంది కార్మికుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను తీసుకురావడం జరిగినది. ఇది కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టకరమైనటువంటిది. కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికుల పాత రేట్లపైన 50 శాతం పెంచి ఇవ్వాలి, రైస్ మిల్లులలో దిగుమతికి ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచుల మూలంగా, ఒక్కో బస్తాలో 80 కేజీల నుండి 90 కేజీల వరకు నింపుకొని రావటం వలన, హమాలీ కార్మికులకు దిగుమతుల సందర్భంగా, మరియు బెడ్లకు వేసే సందర్భముగా, బట్టి పోసే సందర్భముగా అధిక బరువు మోయలేక అనారోగ్యాల పాలై తమ జీవితాలు దుర్భరమవుతున్నాయి. కావున వెంటనే ఈ ప్లాస్టిక్ బస్తాలను నిషేధించాలి, కార్మికులు పనిచేసే ప్రదేశాలలో త్రాగునీటి సౌకర్యం, విశ్రాంతి కోసం షెడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల తదిత సౌకర్యాలను కల్పించాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఈరెల్లి రామచందర్, మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు చిన్న పెల్లి పోశాలు, అధ్యక్షులు కందుల లింగయ్య, కార్యదర్శి కొనక్కటి రమేష్, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, ఉపాధ్యక్షులు గాదే సాంబయ్య,ఏకాంబరం, సహాయ కార్యదర్శి రవి, ఐలయ్య, మండల నాయకులు పుల్లన్న, వెంకన్న, గుగ్గిళ్ళ రాజు, చిన్న కొమురయ్య, గుంశ, బద్రు, మలికంటి సత్యం, కలకోట మురళి, తోటకూరి కుమారస్వామి, భూలక్ష్మి, లచ్చుమ్మ, భద్రమ్మ, యాదమ్మ, బొందాలు తోకల నరేష్, మల్లేష్, దయాకర్, బండి సాగర్, పెర్నక వెంకన్న, మహేష్, నరేష్, యాకూబ్, సుక్క వీరన్న, అంకుష్ నాగరాజు స్వామి సురేష్ మల్లేష్ వెంకన్న రాములు కొమురయ్య సదయ్య కిషన్ రవీందర్ మురళి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా నాయకులుగా రేణుకుంట్ల. సంపత్



**టేకుమట్ల, డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి మాదిగ హాజరై రేణుకుంట్ల సంపత్ మాదిగ భూపాలపల్లి జిల్లా నాయకులుగా ప్రకటించారు వారు మాట్లాడుతూ గత సుమారు నాలుగు సంవత్సరాలనుండి ఎమ్మార్పీఎస్ లో కార్యకర్తనుండి మండల ప్రధాన కార్యదర్శిగా. అధికార ప్రతినిధిగా మరియు మండల ఇంచార్జ్ గా అంచెలు అంచెలు గా ఎదిగి చురుకుగా పనిచేస్తూ అలుపెరుగని పోరాటాలుచేస్తూ ఎన్నో ఒడిదుడుకులను అధికమించి అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ మండలంలోని అందరి మన్నలనను అందుకున్నారు తదనంతరం సంపత్ మాట్లాడుతూ నన్ను జిల్లా నాయకులు చేసిన ఎం ఎస్ పి మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ తిరుపతి ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు కన్నూరి సారయ్య రామ్ చందర్ మండల అధ్యక్షులు శంకర్ ఎం పి ఎస్ మండల అధ్యక్షులు పారనంది భిక్షపతి ఎమ్మార్పీఎస్ గౌ అధ్యక్షులు .మచ్చ సారయ్య ప్రధాన కార్య దర్శి ఇల్లందుల శంకర్ ఎలుకటి నర్సయ్య మచ్చ సరోత్తమ్ పాలుగోన్నారు.

# పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

- బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం
- విజయోత్సవ వేడుకల్లో ప్రసంగించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూర్ ప్రతినిధి, డిసెంబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి విజయఢంకా మోగించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా క్యాంపు కార్యాలయంలో సంబరాలు జరిపారు. బిఈసారి ఎన్నికలలో ప్రాలకుర్తి ప్రజలు నేతృత్వాన్ని కాకుండా నియోజకవర్గ అభివృద్ధిని కోరుకున్నారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తా. మంగళవారం పాలకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోప్రజా పాలనా విజయోత్సవ వేడుకలలో భాగంగా...పార్టీ శ్రేణులు,నియోజకవర్గ నాయకులతో కలసి,కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచి నియోజకవర్గ ప్రజలందరికీ, పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని రేడ్డి ప్రసంగిస్తూ నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబాన్ని ఆదరించి అత్యంత మెజార్టీతో గెలిపించి ప్రజలు తమపై చూఎంచిన ప్రేమ అనురాగలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియంతృత్వానికి సేవా గుణానికి జరిగిన యుద్ధంలో పాలకుర్తి ప్రజలు ఎన్నికలలో నియంతృత్వానికి కాకుండా నియోజకవర్గ అభివృద్ధిని కోరుకున్నారని నియోజకవర్గంలోని అన్ని కుటుంబాల అభివృద్ధికి కృషి చేస్తాన్నాని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణిస్తుంది అని రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని,ఎన్ని ఇబ్బదులు ఎదురైనా ఇచ్చిన హామీలను ఆమలు చేస్తామని అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుదని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే అనేక సంక్షేమ అభివృద్ధి ప్రారంభించినట్లు తెలుపుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారూ ప్రజలకు ఏ సమస్యలు ఉన్న నేరుగా తనని సంప్రదించవచ్చని పార్టీలకు అతీతంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తన్నాని తెలిపారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ నాయకులు,పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనుల కోసం ఆర్ అండ్ బి కార్యాలయాన్ని ముట్టడించిన బిజెపి నాయకులు

- 10 గ్రామాలకు ఉపయోగపడే రోడ్డుపై ఎందుకింత నిర్లక్ష్యం..?
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్



**రామడుగు,డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొత్తపల్లి హవేలీ నుండి వయ షా నగర్ మీదుగా గంగాధర మండల కేంద్రం వరకు దాదాపు 10 గ్రామాలకు ఉపయోగపడే రోడ్డు నిర్మాణ పనుల పట్ల కాంట్రాక్టర్, అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ ప్రశ్నించారు. రామడుగు మండలం లోని రోడ్డు నిర్మాణ పనులు సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ రామడుగు బీజేపీ మండల శాఖ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్లోని ఆర్ అండ్ బి ఎస్ . ఈ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ముట్టడి సందర్భంగా పోలీసులు భారీగా మోహరించి బిజెపి శ్రేణులు ఎస్.ఈ కార్యాలయంలోకి వెళ్లకుండా ప్రధాన గేటును మూసివేశారు. దీంతో బిజెపి నాయకులు కార్యకర్తలు గేటు ఎదుటనే బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ షానగర్ నుండి మోతె,కొరటపెల్లి మీదుగా కొత్తపెల్లి వరకు పిడబ్ల్యుడి రోడ్డు నిర్మాణం కోసం గత మూడు సంవత్సరాల క్రితం 2.14 కోట్ల, తదనంతరం మరో 70 రూపాయలు మంజూరు అయిన ఇంతవరకు నిర్మాణ పనులు పూర్తి చేయలేదన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, దీంతో ఆయా ప్రాంతాల మీదుగా ప్రయాణాలు కొనసాగించే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. , ముఖ్యంగా ఉన్న రోడ్డున తవ్వి గుంతల మయం చేసి, కంకర కుప్పలు ఇష్టం ఉన్నట్టు పోయడంతో వాహనదారులు , ప్రయాణికులు ప్రమాదాల బారిన పడ్డారన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వల్ల జరుగుతున్న ప్రమాదాలకు బాధ్యత ఎవరిదన్నారు...?ప్రమాద బాధితులకు ఎవరు భరోసా కల్పిస్తారని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో ప్రమాదాల గురైన బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని, బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయడానికి అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని కోరుతూ ఆర్ అండ్ బి ఈ.ఈ కి బిజెపి శ్రేణులు వినతి పత్రం సమర్పించగా ఆయన వెంటనే స్పందించి బుధవారం నుండి పనులు ప్రారంభించడానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు . ఇట్టి కార్యక్రమంలో రామడుగు శాఖ బిజెపి మండల అధ్యక్షుడు కరుణాకర్, జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మోడీ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్,పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు వేముండ్ల కుమార్, శ్రీనివాస్ , ఉప్పు తిరుపతి, మేకల లక్ష్మణ్ , కనకయ్య, రవీందర్ మండల ఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్,బూత్ కమిటీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్, కడారి శ్రీనివాస్, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా వాహన తనిఖీలు..



**టేకుమట్ల, డిసెంబర్ 3(పిసిడబ్ల్యూ న్యూస్):** మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా టేకుమట్ల పోలీస్ లు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మంగళవారం మండలంలోని వెల్లంపల్లి గ్రామ శివారులో ఎస్సై గోగికారి ప్రసాద్ ఆదేశాల మేరకు ఎఎస్సై డి. కుమారస్వామి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వకూడదని, అనుమానస్పందం గా ఎవ్వరు కనిపించిన పోలీస్ వారికి సమాచారం అందించాలని కోరారు.వాహనాల తనిఖీలో టి జి పి ఎస్ ఎస్ సి కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# సదయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, డిసెంబర్ 03 (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట మున్సిపాలిటీ సర్వాపురం 5వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి సదయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా వారి నివాసానికి వెళ్ళి పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనస భ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి తుటి శ్రీనివాస్ బండి రమేష్ మండల శ్రీనివాస్ మరియు 5 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని పరామర్శ



**నర్సంపేట, డిసెంబర్ 03 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆత్మహత్య చేసుకుని మరణించిన రైతు కుటుంబాన్ని నర్సంపేట పోస్టుమార్టం వద్దా పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి రైతు ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలి ,రైతు కుటుంబానికి 25 లక్షల ఎక్సగ్రేషియా చెల్లించాలి నెక్కోండ మండలం దీక్షకుంట్ల గ్రామానికి చెందిన రైతు తోట సంపత్ ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరం ఈ సంవత్సరం పంటలు పండక సరైన దిగుబడి రాక పెట్టుబడి కోల్పోయి అప్పుల పాలైనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ కూడా జరగలేదు దీనితో మానసిక వేదనకు గురై ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. అత్మహత్య చేసుకున్న రైతుంకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రెషియా చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దీక్షకుంట్ల గ్రామ మాజీ సర్పంచ్ మరియు గ్రామ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు ఉన్నారు.

# బీసీ సంక్షేమసంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎన్నిక

**- బండి విజయ,కారుపోతుల శ్రీదేవి- బీసీ సంఘం జిల్లానాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

**చెన్నారావుపేట, డిసెంబర్ 03 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ , నర్సంపేట ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ చెన్నారావుపేట మండల బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలిగా బండి విజయ మహిళా ప్రధాన కార్యదర్శిగా కారుపోతుల శ్రీదేవి లతో పాటు చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలిగా ముంజ లక్ష్మీ లను నియమిస్తున్నట్లు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బండి విజయ మాట్లాడుతూ బీసీ కులాల అభ్యున్నతి కోసం అదేవిధంగా బీసీ మహిళల కోసం నిరంతరం కృషి చేస్తున్న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మరియు నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిసి పని చేయడానికి మేము ముందుకు రావడం జరిగిందని తెలిపారు. ఈ మా నియామకానికి సహకరించిన బీసీ నాయకులందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు తెలియజేయడం జరుగుతోందని అన్నారు.



# విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించండి

- రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుంది
- నాణ్యమైన విద్యుత్తు అందించేందుకు సబ్ స్టేషన్ల ఏర్పాటు
- గ్రామస్థాయిలో విద్యుత్ సమస్యలను గుర్తించాలి





**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 3(పీసీడబ్ల్యు న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎంమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి .విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ అధికారులు దృష్టి పెట్టాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ స్టేషన్ ఘన్పూర్ డిఈ రాంబాబు, పాలకుర్తి ఏడిఈ శ్రీనివాస్ తో పాటు విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్తు సమస్యలను ఎంమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గ్రామాల వారీగా విద్యుత్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. లూజ్ లైన్ల సమస్య తీవ్రంగా ఉందని రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. లూజ్ లైన్ సమస్యలు పరిష్కరించి మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వ్యవసాయ బోరుబావులకు విద్యుత్ స్తంభాలు అందుబాటులో లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించేందుకు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా ఉండడంతో ప్రాణహాని జరుగుతుందని సమీక్షలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామస్థాయిలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని తెలిపారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టిందన్నారు. గ్రామస్థాయిలో విద్యుత్ అధికారులు రైతులతో కలిసి సమస్యను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం రైతులకు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పాలకుర్తి మండలం లో 400 మిడిల్ పోల్స్, కొడకండ్లలో 300 మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. విద్యుత్ ఓవర్ లోడ్ సమస్యను పరిష్కరించి, రైతులకు నాణ్యమైన విద్యుత్ను అందించేందుకు పాలకుర్తి మండలంలో తొర్రూరు, మల్లంపల్లి, ముత్తారం గ్రామాల్లో మూడు సబ్ స్టేషన్లను మంజూరు చేయించామని, వెంటనే నిర్మాణ పనులు పూర్తిచేసి వాడుకలోకి తీసుకురావాలని ఆదేశించారు.విద్యుత్ శాఖ సమీక్షలో పాలకుర్తి అర్బన్ ఏఈ ఆవిరినేని రణధీర్ రావు, రూరల్ ఏఈ బోయిని సత్తయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, పాలకుర్తి ఏఎంసీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్లు రాంబాబు, రాకేష్, మన్విత ఏవో గోపాల్ రెడ్డి. వివిధ గ్రామపార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు వివరించాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 3(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు అవగాహన కల్పించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ అధికారి డా? హరీష్రాజ్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి లతో కలిసి సంక్షేమ శాఖల అధికారులలతో విద్యార్థుల ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల పర్యవేక్షించాలని, వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి రోజు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించి ఏమైనా మార్పు కనిపించినట్లయితే సంబంధిత విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో దాదాపు 12 వేల మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని, వైద్య–ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తూ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఫలితాల ప్రకారం తగు వైద్య సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థులు మానసిక ఆందోళనకు గురి కాకుండా మానసిన వైద్య నిపుణులతో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిలో మనోధైర్యాన్ని పెంపొందించాలని తెలిపారు. విద్యార్థులకు బయట నుండి ఆహారం లోనికి రాకుండా చర్యలు తీసుకోవాలని, సకాలంలో మెను ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, రిజస్టర్ల నిర్వహణ పకడ్బంధీగా ఉండాలని తెలిపారు. అనారోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య చికిత్స అందించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.సి. అభివృద్ధి శాఖ అధికారి రవీందర్రెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా సమన్వయకర్త నాగేశ్వర్, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం యంత్రాలు, వివి ప్యాడ్ భద్రత రూమ్లను పరీశించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పత్తి...



**కరీంనగర్,డిసెంబర్ 03(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గ నిర్దేశాల మేరకు ఈరోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం యంత్రాలు వివి ప్యాట్ భద్రపరచు గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

# వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధియే ధ్యేయం

- సిసి రోడ్డు, డ్రైనేజీకి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి ఆరెపల్లె కొత్తపేట గ్రామాలలో 3కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్ మరియు డ్రైనేజ్ నిర్మాణ పనులకు నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే దశల వారిగా అన్ని డివిజన్ల లో సైడ్ డ్రైన్, సీసీ రోడ్ల పనులను చేస్తున్నామని రోడ్డు నిర్మాణ పనుల్లో స్థానిక కాలనీ వాసులు ప్రభుత్వానికి సంహరించాలని కోరారు.కాలనీలలో ఎటువంటి సమస్యలు ఉన్న నా దృష్టికి కానీ నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య మా దృష్టి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ జన్ను శీభారాణి – అనిల్ కుమార్, మండల అధ్యక్షుడు జన్ను సుధాకర్, బుద్దే పెద్దన్న, జన్ను అభిషేకం, అరుణకర్, గాదె రాము, మైనార్టీ నాయకులు అంజత్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అఖిల్ తో నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి గురుకుల బాట

- సమస్యలు ఉంటే హెల్ప్లైన్కు కాల్ చేయండి



**నర్సంపేట, డిసెంబర్ 03 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఉద్యమ నేత , నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మరియు బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర పిలుపుమేరకు నర్సంపేట నియోజకవర్గం బిఆర్ఎస్వి నాయకులు సదిరం వినయ్ మరియు నర్సంపేట బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల మరియు కళాశాల అదేవిధంగా ఎస్సీ ఎస్టీ మరియు బిసి బాయ్స్, గర్ల్స్ హాస్టల్స్ సందర్శించి విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించి మరి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ముఖ్యంగా కొన్ని హాస్టల్స్ లో ఆహారం సరిగ్గా ఉండడంలేదు అని తెలియచేశారు. అదేవిధంగా సరిపడ మరుగుదోడ్ల లేక ఇబ్బందిగా ఉంది అని తెలిపారు.పడుకోవడానికి బెడ్స్ లేక నేల మీద పడుకోవాల్సిన పరిస్థితి ఉందని విద్యార్థులు తెలియజేయడం.అదేవిధంగా వార్డెన్స్ కి గత కొన్ని నెలలుగా జీతాలు రాక ఇబ్బందిగా ఉందని మా దృష్టికి తీసుకురావడం. రెంటెడ్ బిల్డింగ్ ,బిల్డింగ్ రెంట్ కట్టక 10 నెలలు అవుతోంది,బిల్డింగ్ యజమాని నుండి ఇబ్బందులు ఎదురవుతాయి అని యాజమాన్యం తెలియజేశారు. స్పోర్ట్స్ ఆక్టీవిస్ కి ఇంపార్టెన్స్ ఇవ్వడం లేదు. స్పోర్ట్స్ కిట్స్ కూడా పంపిణీ చేయడం లేదు అని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్వి ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్ ను నోటీస్ బోర్డ్ కు అతికించి మీకు ఏ సమస్య ఉన్న హెల్ప్ లైన్ నెంబర్ కు వాట్సప్ లో మెసేజ్ లేదా కాల్ చేసి మీ యొక్క సమస్యను తెలియజేయగలరని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు సందీప్,శ్రీశాంత్,రవీందర్, ఎండి బోలే భాష, సామల ఉషా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో ప్రజాపాలన విజయోత్సవాలు



**పరకాల, డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా బస్టాండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు అన్ని వర్గాల ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా 7 8 వార్డులో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వాడల్లో నెలకొన్న ప్రధాన సమస్యలైన డ్రైనేజీ, సిసి రోడ్, మంచినీటి పైపుల నిర్మాణాలను చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించామని, ఇట్టి పాలను మూడు దశలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని, మొదటి దశ కింద 15 కోట్లతో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి హెల్త్ చెకప్ నిర్వహించారు. అనంతరం వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేసి వికలాంగులను ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుధ్య సిబ్బందిని శాలువాలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజారెడ్డి, కమిషనర్ సుష్మ, కౌన్సిలర్ నల్లెల జ్యోతి అనిల్, కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్ పంచగిరి జయమ్మ హరి, ఏకు రాజు, మార్క ఉమాదేవి, రఘుపతి, ఎమ్మార్వో, విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సమస్యల పరిష్కారాన్ని కృషి: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** మనో సంకల్పం ముందు.. వైకల్యం అడ్డు కాదని, వారు అన్ని రంగాల్లో రాణించాలని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ పరిధిలోని పైడిపల్లి గ్రామంలో వికలాంగుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సమవేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని, వికలాంగులందరికి దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా వికలాంగులకు మీ సమస్యలను రెండు నెలల్లో పరిష్కరిస్తానని అలాగే వికలాంగులకు గౌరవం దక్కే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ జన్ను శీభారాణి – అనిల్ కుమార్, మండల అధ్యక్షుడు జన్ను సుధాకర్, బుద్దే పెద్దన్న, జన్ను అభిషేకం, అరుణకర్, గాదె రాము, మైనార్టీ నాయకులు అంజత్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అఖిల్ తో నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు వికలాంగుల సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జరిగిన పట్టణ దినోత్సవ విజయోత్సవాలు

- అబ్బురపర్చిన నృత్య రూపక కళా ప్రదర్శనలు
- కాళోజీ కళాక్షేత్రంలో వైభవంగా జరిగిన ప్రజా పాలన విజయోత్సవాలు



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 3 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజాపాలన విజయోత్సవాలను పురస్కరించుకుని జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో కాళోజీ కళాక్షత్రంలో పట్టణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. మంగళవారం సాయంత్రం కాళోజీ కళాక్షత్రంలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలనుగ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, కార్పొరేటర్ రావుల కోమల లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నగరంలోని మహిళలు, విద్యార్థులు, చిన్నారులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను చాటుతూ చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, కూచిపూడి,కోలాటం, జానపద నృత్యాలు, అన్నమాచార్య సంకీర్తనలు, నృత్యగాన రీతులు వీక్షకుల్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు అందర్నీ అబ్బురపర్చాయి. పట్టణ దినోత్సవ వేడుకల సందర్భంగా స్వయం సహాయక సభ్యులకు, వీధి వ్యాపారులకు, ఇందిరా మహిళ శక్తి నిర్వహాకులకు మొత్తం 610 మందికి 8 కోట్ల 79 లక్షల రూపాయల బ్యాంక్ లింకేజే చేక్కులను. మేయర్ , కుడా చైర్మన్, కమిషనర్ అందజేశారు. విశిష్టత సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులకు, డి ఆర్ ఎఫ్ సిబ్బంది, అర్బన్ మలేరియా సిబ్బంది, ఉత్తమ ప్రదర్శన కనబర్చిన మెప్మా సిబ్బంది, ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ నిర్వాహకులకు శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందించారు. ఉత్తమ సాంస్కృతిక ప్రదర్శించిన విజేతలకు మేయర్ , కుడా చైర్మన్, కమిషనర్ లు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందించి సన్మానించారు.అంతకు ముందు వరంగల్ జిల్లా సాంస్కృతిక సారథి కళకారులు ఆలపించిన పాటలు, నృత్యాలు ప్రజాపాలన విశిష్టత చాటాయి. వివిధ ప్రదర్శనలతో కాళోజీ కళాక్షేత్రం సందడిగా మారింది.ఈ కార్యక్రమంలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర , హన్మకొండ డిఆర్ ఓ గణేష్, డిఆర్డీఓ శ్రీను, బల్దియా అన్ని శాఖల వింగ్ అధికారులు, సిబ్బంది, మెప్మా సిబ్బందిపలువురు కళాకారులు, కళాభిమానులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# అమర వీరుడు శ్రీకాంతాచారికి బీఆర్ఎస్ నాయకుల నివాళి..

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 03(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆయనకు ఘనంగా నివాళులర్పించింది, తెలంగాణ ఉద్యమంలో తన బలిదానంతో కోట్లాది తెలంగాణ గుండెలను కదిలించిన, తన అమరత్వంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన శ్రీకాంతా చారిని ఈ తెలంగాణ గడ్డ ఎప్పటికీ మరువబోదని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మొహమ్మద్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు,

